TS 24 0026809

# నేటి ప్రభాతదర్శిని

మా వార్త రేపటి వెలుగుకు నిదర్శనం

ఎడిటర్ : కనుకుల ఆనంతరెడ్డి

www.netiprabhatadarshini.in 94932 72754

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 157 | ఆదివారం, జూన్ 28, 2026 | పేజీలు : 02 | వెల రూ. 1.00/-

విలేఖరులు కావలెను

నేటి ప్రభాతదర్శిని దినపత్రికలో...

నియోజకవర్గ ఇంచార్జ్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 94932 72754

# నర్సింగ్ కాలేజీ తొలి గ్రాడ్యుయేషన్ డే





### విద్యార్థులకు డిగ్రీ పట్టాల ప్రదానం చేసిన పోచారం

**నేటి ప్రభాతదర్శిని బాన్సువాడ ప్రతినిధి**

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని భారత్ గార్డెన్స్‌లో శనివారం బాన్సువాడ దీూష నర్సింగ్ కాలేజీ తొలి బ్యాచ్ విద్యార్థుల "వాలెటే ఒ గ్రాడ్యుయేషన్ సెరమోనీ" వైభవంగా జరిగింది. 27 జూన్ 2026న జరిగిన ఈ వేడుకలో బీఎస్సీ నర్సింగ్ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు డిగ్రీ పట్టాలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి హాజరై గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందజేశారు. గౌరవ అతిథిగా రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ "నర్సింగ్ అనేది కేవలం ఉద్యోగం కాదు, ఇది మానవత్వానికి చేసే సేవ. మీరు ధరించే యూనిఫాం వెనుక ఎంతో మంది రోగుల ఆశలు, నమ్మకం ఉన్నాయి. సేవా దృక్పథంతో, నైపుణ్యంతో రోగులకు అండగా నిలవండి" అని విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. బాన్సువాడలో నర్సింగ్ కాలేజీ రావడం స్థానిక విద్యార్థులకు గొప్ప అవకాశమని, వారు రాష్ట్రానికే గర్వం తెచ్చే నర్సులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపల్ ఆనిప్రణతి కాలేజీ ప్రగతి, విద్యార్థుల విజయాలను వివరించారు. ఈ వేడుకలో బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధ్యాపకులు, గ్రాడ్యుయేట్ల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. "వాలెటే" - అంటే వీడ్కోలు అనే పేరుతో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ కాలేజీ జ్ఞాపకాలను పంచుకున్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు, ఓత్ టేకింగ్ సెరమోనీతో కార్యక్రమం భావోద్వేగంగా సాగింది. తల్లిదండ్రులు తమ పిల్లలకు పట్టాలు అందే సన్నివేశాన్ని కన్నీళ్లతో చూసి ఆనందం వ్యక్తం చేశారు.



## బుంగ మరమ్మతు పనుల నాణ్యతలో రాజీ పడేది లేదు : ఎమ్మెల్యే పోచారం

**నేటి ప్రభాతదర్శిని బాన్సువాడ ప్రతినిధి. బాన్సువాడ**

పట్టణంలోనీ కల్కి చెరువు బుంగ మరమ్మత్తు పనులు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి శనివారం ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ తో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ కల్కి చెరువు బుంగ మనమ్మత్తు పనుల కోసం ప్రభుత్వం 27.60 లక్షలు మంజూరు చేసిందని తెలిపారు. పనుల్లో ఇలాంటి నాణ్యత లోపాలు లేకుండా పకడ్బందీగా పన్ను నిర్వహించాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. భవిష్యత్తులో మళ్లీ సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా పనులు చేయాలని అధికారులకు సూచించారు.కల్కి చెరువు ద్వారా రైతులకు సాగునీరు అందుతున్నందున సాగునీరు అందుతున్నందున మరమ్మత్తు పనులను వేగంగా పూర్తి చేసి నీటి వృధాను అరికట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ శ్రీ చంద్ ,ఏ ఈ నితిన్, జంగం గంగాధర్, కృష్ణారెడ్డి, నార్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లేపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం అక్రమాలపై 11 మందిపై కేసు నమోదు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
### అక్రమాలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు

**నేటి ప్రభాతదర్శిని పెద్దపల్లి, జూన్-27:**

మంథని మండలం మల్లేపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన అక్రమాల వ్యవహారాన్ని జిల్లా యంత్రాంగం అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సివిల్ సప్లైస్ శాఖ తనిఖీ నివేదికలు, పంచనామా, సంబంధిత అధికారుల నివేదికల ఆధారంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) అధికారులు మంథని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, 11 మందిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) FIR No: 137 తేదీ : 25/06/2026 ,సెక్షన్లు 318(4),316(4),316(5),338,61(2) కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రాథమిక విచారణలో ట్యాబ్ ఆపరేటర్ నకిలీ ట్రక్ చిట్లు సృష్టించడం, కొనుగోలు రికార్డుల్లో అక్రమ నమోదులు చేయడం, స్టాఫ్ అసిస్టెంట్ అక్రమ ధాన్యం రవాణాకు సహకరించడం, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి ప్రమేయంతో కుట్రపూరితంగా వ్యవహరించినట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రమేయం ఉన్న 11 మందిపై కేసు నమోదు చేయడంతో పాటు, దర్యాప్తులో మరెవరి ప్రమేయం వెలుగులోకి వచ్చినా వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తనిఖీల్లో మూడు లారీల్లో తరలిస్తున్న 2,213 బస్తాల (885.20 క్వింటాళ్లు) ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే ఎనిమిది నకిలీ ట్రక్ చిట్ల ద్వారా 5,421 బస్తాల (2,168.40 క్వింటాళ్లు) ధాన్యాన్ని కొనుగోలు రికార్డుల్లో అక్రమంగా నమోదు చేసినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు పేర్కొన్నారు. రైతుల శ్రమను దోపిడీ చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పూర్తి పారదర్శకతను



పాటించేలా అన్ని కొనుగోలు కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలతో పాటు శాఖాపరమైన చర్యలు కూడా తప్పవని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆ ప్రకటనలో తెలిపారు.



## ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

### ఆర్సెటి డైరెక్టర్ అమర్ సింగ్

**నేటి ప్రభాతదర్శిని బాన్సువాడ ప్రతినిధి**

పసురుల్లాబాద్ మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ అనే అంశంపై జరిగిన ఆరు రోజుల కార్యక్రమం నేటితో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆర్సెటి డైరెక్టర్ అమర్ సింగ్ మాట్లాడుతూ ఫైనాన్షియల్ లిటరసీ సిఆర్పిఎస్ అనే 6 రోజుల కార్యక్రమానికి హాజరైన వివిధ మండలాలకు సంబంధించిన మహిళా సంఘాల కార్యకర్తలకు పూర్తిస్థాయిలో ఆర్సెటి శిక్షణ ఇచ్చిందని, దీని ద్వారా మహిళలు ఆర్థిక సాధికారిక పొందుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రాజయ్య, అధ్యాపకులు సూర్య తేజ, జీవన్ నాయక్, మౌనిక, నిఖిత, సంస్థ ప్రతినిధులు సార్తిక, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## హుస్నాబాద్ నియోజకవర్గంలో 74.49 కి.మీ మేర హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ రహదారుల అభివృద్ధికి రూ.148.97 కోట్లు మంజూరు

**నేటి ప్రభాతదర్శిని హుస్నాబాద్ జూన్ 27:**

హుస్నాబాద్ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ఈ మేరకు హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హామ్) ద్వారా మొత్తం 74.49 కిలోమీటర్ల మేర రహదారుల అభివృద్ధికి రూ.148.97 కోట్లు మంజూరు చేశారు. మంజూరైన రోడ్లలో హనుమకొండ, కరీంనగర్, సిద్దిపేట జిల్లాలకు చెందిన మొత్తం 8 ప్రధాన రహదారి పనులు ఉన్నాయి. వీటి ద్వారా హుస్నాబాద్ నియోజకవర్గంలోని గ్రామాలకు మెరుగైన రహదారి అనుసంధానం కల్పించడంతో పాటు ప్రజలకు సురక్షితమైన, వేగవంతమైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుంది.

**హుస్నాబాద్ నియోజకవర్గంలో మనురైన హమ్ రోడ్ల వివరాలు:**

హనుమకొండ జిల్లా 1.హనుమకొండ జిల్లాలోని గుంటూరుపల్లి - కేశవాపూర్ వయా తిమ్మాపూర్ రహదారి బలోపేతం (3.99 కి.మీ.) రూ.3.5 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు.. 2.హనుమకొండ జిల్లాలోని వంగర - ములకనూరు - భీమదేవరపల్లి రహదారి బలోపేతం 5.00 కి.మీ లకు రూ.4.39 కోట్ల రూపాయలు 3.హనుమకొండ జిల్లా పరిధిలోని బావుపేట్ - కమలాపూర్ రోడ్ (బావుపేట్ , ఆరేపల్లి, గుంటూరుపల్లి ,శంబునిపల్లి , కనిపర్తి కమలాపుర్) 6.00 కి.మీ లకు రూ.6.95 కోట్ల రూపాయలు కరీంనగర్ జిల్లా 4.కొత్తగట్టు--దుద్దెనపల్లి రహదారి బలోపేతం (10.90 కి.మీ లకు రూ.9.57 కోట్ల రూపాయలు సిద్దిపేట జిల్లా లో మంజూరైన రోడ్లు 5.తంగలపల్లి - బద్దిపడిగ వయా గుండారెడ్డిపల్లి రహదారి బలోపేతం 8.00 కి.మీ లకు రూ.7.02 కోట్ల రూపాయలు 6.ముల్కనూర్--కొహెడ రహదారి బలోపేతం 16.00 కి.మీ లకు 18.53 కోట్ల రూపాయలు 7.కోహెడ - దేవక్కపల్లి వయా రామచంద్రాపూర్ రహదారి విస్తరణ, బలోపేతం 14.60 కి.మీ లకు 40.1 కోట్ల రూపాయలు 8.హుస్నాబాద్--అక్కన్నపేట పీడబ్ల్యూడీ రహదారి విస్తరణ, బలోపేతం 10.00 కి.మీ. లకు రూ.58.91 కోట్లు హుస్నాబాద్ నియోజకవర్గంలో భారీ మొత్తం లో రోడ్ల అభివృద్ధికి 148.97 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి ,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ పనులు పూర్తయితే గ్రామీణ ప్రాంతాల ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు వ్యవసాయ, వాణిజ్య, విద్య, వైద్య సేవలకు మెరుగైన




అనుసంధానం ఏర్పడుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఈ రహదారి ప్రాజెక్టులు కీలక మైలురాయిగా నిలుస్తాయన్నారు.

